క్లుప్తంగా

ఆడుదాం ఆంధ్రాకు సర్వం సిద్ధం

బల్లికురవ: ప్రభుత్వం క్రీడాకారుల్లో స్నేహ భావం ఐక్యత పెంపొందించేందుకు ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్ ప్రవేశపెట్టిందని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య అన్నారు. మంగళవారం నుంచి జనవరి 9 వరకు 20 సచివాలయాల్లో టోర్నమెంట్ జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే క్రీడలకు కావాల్సిన కిట్లు క్రీడా మైదానాన్ని సిద్ధం చేశామని, 617 టీమ్‌లు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో విజేతలుగా నిలిచిన జట్లకు జనవరి 10 నుంచి 23 వరకు మండల స్థాయిలో, 24 నుంచి 30 వరకు నియోజకవర్గస్థాయిలో జనవరి 31 నుంచి ఫిబ్రవరి 5 వరకు జిల్లాస్థాయిలో, ఫిబ్రవరి 6 నుంచి 10 వరకు రాష్ట్రస్థాయిలో పోటీలకు విజేతలకు బహుమతులు అందిస్తారని ఎంపీడీవో వివరించారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

వేటపాలెం: కోడి పందేల శిబిరంపై పోలీసులు దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేశారు. ఎస్సై జీ సురేష్ వివరాల మేరకు.. సోమవారం రామన్నపేట శివారులో గల కనక నాగవరపమ్మ అమ్మవారి దేవస్థానం వెనక కోడిపందేలు ఆడుతున్నారని సమాచారం అందిందని తెలిపారు. వెంటనే సిబ్బందితో కలిసి దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మరి కొంత మంది పరాయ్యారని తెలిపారు. శిబిరం వద్ద వదిలి వెళ్లిన 15 మోటార్ బైక్‌లు, మూడు పందెం కోళ్లు, రూ. 3,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందిస్తున్న సంఘు నాయకులు

చీరాల అర్బన్: మృతుడి కుటుంబానికి రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ఆర్థిక సాయం అందించారు. మండలంలోని కావూరివారి పాలెం పంచాయతీలోని పాలిబోయినవారి పాలానికి చెందిన పగడం నాగేశ్వరరెడ్డి (74) ఆదివారం మరణించగా సోమవారం చీరాల నియోజకవర్గ రెడ్డి సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు రొండా పట్టాభిరామిరెడ్డి సూచన మేరకు అధ్యక్షులు అక్కల పోలిరెడ్డి, సంఘ సభ్యులు ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తక్షణ సహాయం కింద రూ.10 వేలు అందించి కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారులు పిన్నపరెడ్డి శ్రీనివాసులరెడ్డి, బడే శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి అప్పల శ్రీనివాసులరెడ్డి, కోశాధికారి కంచి సాంబిరెడ్డి, ఉపాధ్యక్షులు మేడిబోయిన బలరామిరెడ్డి, ఉప కార్యదర్శులు డి.రమణారెడ్డి, అట్ల చంద్రశేఖర్‌రెడ్డి, పాకనాటి సుధాకరరెడ్డి, కమిటీ సభ్యులు రొండా భరత్‌రెడ్డి, నల్లమల్లపు రమేష్‌రెడ్డి, అక్కల రాజశేఖరరెడ్డి, గ్రామ పెద్దలు పాలిబోయిన శేషారెడ్డి, పి.సుబ్బారెడ్డి, ఎం.చిన్నవెంకటేశ్వరరెడ్డి, ఎం.పెద కొండలరెడ్డి, ఆసాది శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయానికి భూమి పూజ

అద్దంకి: వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన పానెం హనిమిరెడ్డి శరవేగంగా తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తున్నారు. పార్టీకి సంబంధించిన కార్యాలయం అవసరం కావడంతో పట్టణంలో స్థలాన్ని సేకరించి పార్టీ కార్యాలయాన్ని నిర్మించడానికి సోమవారం స్థానిక నాయకులు, సిద్ధాంతి చేత కొలతలు తీయించి భూమి పూజ చేశారు. దీంతో త్వరలో నాయకులు, కార్యకర్తలు పార్టీకి సంబంధించిన కార్యాక్రమాలు నిర్వహించుకోడం కోసం ఒక మంచి భవనం అందుబాటులోకి రానుంది.

శింగరకొండ దర్శిని


ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్టు

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, దక్షిణాయనం, మర్గశిర మాసం, రోహిణి నక్షత్రం చతుర్దశి తిథి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర సోమవారం తెలిపారు. క్షేత్రప్రాధాన్యం ఉన్న మంగళవారం ఆంజనేయ స్వామికి ఇష్టమైన ఆకు పూజ చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని చెప్పారు. ఉదయం బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంటల వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు సువర్చలా సహిత దక్షిణాభిముఖ ప్రసన్నాంజనేయ స్వామి ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.


కలవకూరు చర్చిలో చీరలు అందజేస్తున్న హనిమిరెడ్డి


కారంచేడులో ఏసుక్రీస్తు జనన విధానం తెలిపే సెట్టింగులు


చీరాల: ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు

క్రీస్తు జననం.. జగమంతా సంబరం

- భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండుగ
- కిటకిటలాడిన చర్చిలు
- దైవ సందేశం ఇచ్చిన పాస్టర్లు


యద్దనపూడిలో దైవసందేశాన్ని అందిస్తున్న రెవరెండ్ రిచర్డ్స్ పచ్చ

బల్లికురవ/మేదరమెట్ల/జే.పంగులూరు/అద్దంకి/అద్దంకి రూరల్: హ్యాపీ హ్యాపీ క్రిస్మస్.. మేరీ మేరీ క్రిస్మస్ అంటూ చర్చిలు మోర్మోగాయి. ఏసు క్రీస్తు జన్మించిన రోజును క్రైస్తవులు అత్యంత ఘనంగా క్రిస్మస్ పండుగగా జరుపుకుంటారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులందరూ ఎంతో పవిత్రంగా ఈ వేడుకల్లో పాల్గొంటారు. ఈసందర్భంగా చర్చీలు అన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. క్రైస్తవులు చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేసి సన్నిహితులు, కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థనల అనంతరం పిండి వంటలు, నోరూరుంచే మాంసపు వంటలు తయారు చేసుకుని ఇంటిల్లిపాది ఆనందంగా ఆరగించారు.

■ లోకరక్షకుడు ఏసుక్రీస్తు అని వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి అన్నారు. క్రిస్మస్ సందర్భంగా సోమవారం మండలంలోని కలవకూరు గ్రామంలోని కవనెంట్ చర్చి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. దీనిలో భాగంగా గ్రామంలోని గాంధీజీ, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అద్దంకిలోని పసుమర్తి పాలెంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలోని క్రిస్మస్ వేడుకలో పాల్గొని కేక్ కట్ చేశారు. పాస్టర్ యేసుబాబు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మహిళలకు బైబిల్ గ్రంథాలను అందజేశారు. చర్చి పక్కన ఉన్న సామాజిక భవనాన్ని పరిశీలించారు. కార్యక్రమాల్లో అద్దంకి మండల పార్టీ కన్వీనర్ గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, అద్దంకి పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, వైస్ చైర్మన్ పద్మేష్, వార్డు కౌన్సిలర్‌లు, వార్డు ఇన్‌చార్జులు, చర్చి సంఘం నాయకులు పాల్గొన్నారు.

■ ప్రేమ క్షమాగుణంతో విశ్వమానవాళికి ఏసుక్రీస్తు లోకరక్షకుడుగా నిలిచారని బల్లికురవ, వల్లాపల్లి, చర్చి పాస్టర్‌లు, డీ సురేష్‌బాబు, రాబర్ట్ అన్నారు.

క్రిస్మస్ వేడుకలను మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. క్రీస్తు జననం సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలతోపాటు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.

■ దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో మండలకేంద్రం కొరిశపాడులో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు, అనాథలకు దుప్పట్లు, బ్రెడ్‌లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దార్ల రామకృష్ణ, దార్ల కోటేశ్వరరావు, గుడిమెట్ల నాగేశ్వరరావు, దార్ల అంజనేయులు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

■ జే.పంగులూరు మండల పరిధిలోని అరికట్లవారిపాలెంలో గ్రామంలోని క్రిస్మస్ పండగను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా రేణింగవరం గ్రామంలోని పెట్రోల్ బంకు వద్ద నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ పానెం హనిమిరెడ్డి పాల్గొని క్రిస్మస్ కేక్ కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డిని అక్కడి నాయకులు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు పులికం కోటిరెడ్డి, మండల నాయకులు స్వయంపు హనుమంతురావు, సర్పంచ్ హరిప్రసాద్‌రెడ్డి, ముప్పవరం మాజీ సర్పంచ్ సుధాకర్, వైఎస్సార్ సీపీ నాయకులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా క్రిస్మస్ వేడుకలు..

కారంచేడు/యద్దనపూడి/మార్టూరు/చినగంజాం: సర్వలోక మానవాళి రక్షణ కోసమే ఈ లోకంలో ఏసుక్రీస్తు జన్మించారని కారంచేడులోని లూర్దుమాత దేవాలయం ఫాదర్ సందీప్‌రెడ్డి అన్నారు. సోమవారం వేకువజాము నుంచే ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, ఆప్యాయత, శాంతి, సహనం కలిగి జీవించాలని ఆయన సందేశమిచ్చారు. మండలంలోని కుంకలమర్రు చర్చి కాంపౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పెద్ద ఎత్తున క్రైస్తవులు పాల్గొన్నారు. స్వర్ణ, ఆదిపూడి, దగ్గుబాడు, కొడవలివారిపాలెం, రంగప్పనాయుడువారిపాలెం, జరుబులవారిపాలెం, గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

■ పాపాలతో నిండిన జగత్తును తన పరిశుద్ధాత్మతో సంస్కరించిన లోక రక్షకుడైన క్రీస్తు జన్మించిన క్రిస్మస్ పర్వదినాన్ని మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన చర్చిలు క్రీస్తు రాకకు ఘనస్వాగతం పలికాయి. సర్వమానవాళి రక్షణకు అవతరించిన క్రీస్తుకు పాస్టర్లు దివ్య బలిపూజ సమర్పించారు. మండలంలోని పూనూరు ఆంధ్రా లూథరన్ ఇవాంజికల్ చర్చిలో పాస్టర్ బొందు రాజేష్., బేతేలు ప్రార్థన మందిరంలో మల్లవరపు జీవన్, యనమదల ప్రార్థన మందిరంలో అనూక్, దైవసందేశాన్ని అందించారు. యద్దనపూడి ఎపిఫనియా క్రీస్తు లూథరన్ దేవాలయం నందు రెవరెండ్ రిచర్డ్స్ పచ్చ దైవసందేశాన్ని అందించారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్ అన్వేష్ 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

■ మార్టూరు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్టూరు, వలపర్ల, ద్రోణాదుల, కోనంకి, బొబ్బేపల్లి, కోలలపూడి తదితర అన్ని గ్రామాల్లోని చర్చిలలో మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి ఆవరణలో ప్రత్యేకంగా ఎలక్ట్రికల్ లైటింగ్‌లతోను క్రిస్మస్ స్టార్లను ఏర్పాటు చేసి అలంకరించారు.

విద్యుద్దీపాలతో ప్రార్థనామందిరాలు..

చీరాల/వేటపాలెం: క్రిస్మస్ పర్వదినాన్ని చీరాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ, చీరాల పరిసర ప్రాంతాల్లోని చర్చిలను సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. చిన్నా పెద్ద, పేద, ధనిక అనే తారతమ్యాలు లేకుండా క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. లోకరక్షకుడు కరుణామయుడైన ఏసుక్రీస్తు జన్మదినోత్సవం పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. చీరాలలో 100 ఏళ్ల చరిత్ర గల సెయింట్‌మార్క్స్ లూథరన్ చర్చి, బేర్‌పేట, బేర్ ఆస్పత్రి ఆవరణలో గల సెయింట్‌లూక్స్ చర్చి, జాన్‌పేటలోని సెయింట్‌మార్క్స్ లూథరన్ జాన్ చర్చి, కుందేరు ఒడ్డున గల బెరాక చర్చి, ఐఎల్‌టీడీ కాలనీలోని సెయింట్ మార్క్స్ దేవాలయం, ఉజిలిపేటలోని సెయింట్‌మార్క్స్, మన్నా ప్రార్థనా మందిరాల్లో లోకరక్షకుని జన్మదినం సందర్భంగా ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థలు చేశారు. సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చి ఆవరణ మొత్తం విద్యుత్ దీపాలతో అలంకరించారు. అలానే హారిస్‌పేట, థామస్‌పేట, హయ్యర్‌పేట, జాన్‌పేట, జయంతిపేట, మరియమ్మపేట, మేరి క్రిస్టియన్‌పేట, ఐక్యనగర్, పేరాల ఆనందపేట, శృంగారపేట, గాంధీనగర్, శాంతినగర్, ఉజిలీపేట, జవహర్‌నగర్, విఠల్‌నగర్, రామ్‌నగర్, దండుబాటరోడ్డు, బేరుపేట, సాల్మన్‌సెంటర్, సిపాయిపేట, ప్రసాదనగరం, కాలేజి సెంటర్, రామకృష్ణాపురం, జాండ్రపేట, విజయనగర్ కాలనీ ప్రాంతాలతో పాటు ఈపూరుపాలెం, వాడరేవు, జాండ్రపేట, విజయలక్ష్మీపురం ప్రాంతాలలోని ప్రార్థనా మందిరాలను విద్యుత్ కాంతులతో అలంకరించారు.

■ వేటపాలెం మండలంలోని సాల్వేషన్ ఆర్మీ చర్చి, షాలేము, మంకెనవారి పాలెం, చేగూడివారిపాలెం వద్ద గల చర్చిలో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌సీఎం చర్చిలో బాల ఏసు జన్మించిన పాకను రంగురంగు దీపాలతో ఏర్పాటు చేశారు. పాకలో బాల ఏసును ఉంచి ప్రార్థనలు చేశారు. ఫాదర్స్ క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యత, ఏసు ప్రభువు పుట్టుక గురించి వివరించారు.

పర్చూరు(చినగంజాం): పర్చూరు మండలంలోని నాగులపాలెం, పర్చూరు. పెద్దివారిపాలెం, ఉప్పుటూరు, కొల్లావారిపాలెం, వీరన్న పాలెం, దేవరపల్లి, గర్నెపూడి,చెరుకూరు గ్రామాలలో క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవులు నిర్వహించుకున్నారు. నాగులపాలెం లూథరన్ చర్చిలో, దేవరపల్లిలో చర్చిని క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని విద్యుద్దీపాలతో శోభాయమానంగా నిర్వహించారు.


నాగులపాలెం లూథరన్ చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు


అరికట్లవారిపాలెంలో చర్చి ముందు ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణ


దేవరపల్లిలో విద్యుద్దీపాలతో అలంకరించిన చర్చి



బల్లికురవలో కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న క్రైస్తవులు



కోనంకి హోసన్నా మందిరంలో ప్రార్థనలు నిర్వహిస్తున్న భక్తులు


కొరిశపాడులో క్రిస్మస్ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన అతిథులు


వేటపాలెం ఆర్‌సీఎం చర్చిలో బాల ఏసుతో ఏర్పాటు చేసిన పశువుల పాక


అద్దంకి చర్చిలో కేక్ కట్ చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి హనిమిరెడ్డి


చీరాల: విద్యుత్ దీపాలతో అలంకరించిన సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చి



చీరాలలో చర్చిల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లైటింగ్

ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి


వాజ్‌పేయి జయంతి నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

చీరాల అర్బన్: చీరాల మండలం దేవాంగపురి పంచాయితీలో మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత వాజ్‌పేయి జయంతిని బీజేపీ నాయకులు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీజేపీ బాపట్ల పార్లమెంట్ కన్వీనర్ బండారుపల్లి హేమంత్ కుమార్ జెండా వందనం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దత్త జయంతి వార్షిక వేడుకలు

బేస్తవారిపేట: దత్త జయంతి నవమ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక నెహ్రూ బజార్‌లోని సాయినిలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు దత్తసాయి భరద్వాజ్ భక్త బృందం కమిటీ సభ్యులు తెలిపారు. బాబాకు కాగడ హారతి, పంచామృత అభిషేకాలు, గురు చరిత్ర పారాయణం, స్వామి కళ్యాణం, మధ్యాహ్నం అన్నదానం నిర్వహిస్తామన్నారు.

రాధాకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు


భగవద్గీత పారాయణ నిర్వహిస్తున్న భక్తులు

చీరాల అర్బన్: పట్టణంలోని పాపరాజుతోటలోని రాధాకృష్ణమందిరంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రోహిణి నక్షత్రం సందర్భంగా సీతారామాంజనేయ షణ్ముఖ మహిళా సమాజం ఆధ్వర్యంలో భగద్గీవత 18 అధ్యాయాలు పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించారు. అనంతరం 30 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో రాధాకృష్ణ మందిర కమిటీ సభ్యులు నల్లూరి బ్రహ్మం, కె.రమేష్, కె.శంకరరావు, ప్రతాప్ సాయిబాబు, వలివేటి రాంబాబు, గుగ్గిలం గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో గంగమ్మ గుడి పునర్నిర్మాణం

పుల్లలచెరువు: దాతల సహకారంతో పుల్లలచెరువులోని చిన్నకండ్లేరు చెరువు వద్ద గంగమ్మదేవత గుడి పునర్నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. పుల్లలచెరువు చిన్నకండ్లేరు చెరువు వద్ద పూర్వకాలంలో గంగమ్మగుడి నిర్మించారు. కాలక్రమంలో గుడి పాడుబడింది. దీంతో గ్రామస్తులు గుడి పునర్నిర్మాణానికి కంకణం కట్టుకున్నారు. దాతల సహకారంతో గుడి నిర్మించేందుకు పురోహితుల వేదమంత్రాల మధ్య శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దంపతులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కమిటీ సభ్యులు కె.రఘు, జి.గురునాథం, డిష్ చిన్నా, కె.కుమార్, యల్లయ్య, వాసు, పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణం అభినందనీయం


మేరీమాత ఆలయాన్ని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి హనిమిరెడ్డి

సంతమాగులూరు (అద్దంకి): మేరీ మాత దేవాలయం గ్రామంలో నిర్మించడం అభినందనీయమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి అన్నారు. ఆయన సోమవారం మండలంలోని ఏల్చూరు గ్రామంలోని సచివాలయానికి సమీపంలో క్రైస్తవులు నిర్మించుకున్న మేరీమాత దేవాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం గ్రామంలో 500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ క్రీస్తు బోధనలు అనుసరనీయమని, ఆయన బోధనలు అనుసరిస్తే ప్రపంచంలో శాంతి, సహనం నెలకొంటాయన్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు, క్రైస్తవులు పాల్గొన్నారు.


దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

దేవాలయ ప్రారంభోత్సవంలో శాప్‌నెట్ చైర్మన్..

ఏల్చూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన మేరిమాత దేవాలయ ప్రారంభోత్సవంలో రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, మేరిమాత దేవాలయ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులకు రాయితీ విత్తనాల పంపిణీ


రైతులకు విత్తనాలు అందిస్తున్న ఏవో కాశీవిశ్వనాథ్

వేటపాలెం: తుఫాన్ కారణంగా నష్టపోయిన బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ఏవో ఐ కాశీవిశ్వనాథ్ తెలిపారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన 174 మంది రైతులకు 80 శాతం రాయితీపై విత్తనాలు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లా డుతూ అక్కాయిపాలెం 76 మంది రైతులకు 11 క్వింటాలు, చల్లారెడ్డి పాలెంలో 10 మంది రైతులకు 3 క్వింటాలు, కొత్తపేటలో 32 మంది రైతులకు ఆరు క్వింటాలు, పాపాయిపాలెంలో 56 మందికి ఎనిమిది క్వింటాలు, మండలంలో మొత్తం 174 మంది రైతులకు 28 క్వింటాలు 80 శాతం రాయితీపై అందించామని తెలిపారు. మినుములు 37 క్వింటాలు, వేరుశనగ 150 క్వింటాలు మండలానికి కేటాయించారన్నారు. కార్యక్రమంలో వీఏఏలు స్వాతి, రామారావు, వినయ్, శివనాగబాబు, పాల్గొన్నారు.